# రౌండ్ టేబుల్ ఇండియాతో శ్రీరామ్ వెల్త్ ఒప్పందం



ఒప్పంద పత్రాలపై సంతకాలు చేస్తున్న సంస్థల నిర్వాహకులు

చెన్నై, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సమాజంలో వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలను పెంపొందింపజేయడమే తమ లక్ష్యమని శ్రీరామ్ వెల్త్ ఎండీ వికాస్ సతీజా తెలిపారు. నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో సామాజిక సహాయ కార్యక్రమాలను విరివిగా చేపట్టేలా శ్రీరామ్ వెల్త్ లిమిటెడ్, ప్రఖ్యాత రౌండ్ టేబుల్ ఇండియాతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఆ ప్రకారం శ్రీరామ్ వెల్త్ తన క్లయింట్లను దేశావ్యాప్తంగా చేపట్టే సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కలిగించనుంది. రౌండ్ టేబుల్ ఇండియా జాతీయ అధ్యక్షుడు రాచిత్ బన్సాల్, శ్రీరామ్ వెల్ ఎండీ వికాస్ ఈ ఒప్పందంపై సంతకం చేశారు.